# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## చందనం చమ్కీల మిశ్రమంతో బంగారమ్మ



కార్వేటినగరం, జూన్ 13 ప్రభాతవార్త: కార్వేటినగరం గ్రామదేవతను చందనం, చమ్కీల మిశ్రమంతో బంగారమ్మను తయారు చేశారు. తెల్లవారిజామున అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయాన్ని సుందరంగా తయారు చేశారు. అమ్మవారిని చమ్కీలు, చందనం మిశ్రమంతో అమ్మవారిని తయారు చేసి పట్టువస్త్రాలు, ఆభరణాలు, పువ్వులతో అలంకరించారు. అమ్మవారు చమ్కీల కాంతితో మెరిసిపోయారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని బంగారమ్మను దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయఅధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాధమొదలియార్, అర్చకులు చిందబరం, భక్తులు పాల్గొన్నారు.

## వెంకన్న సేవలో కేంద్రమంత్రి పీయూష్‌గోయల్

తిరుమల, జూన్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:



కేంద్రవాణిజ్యపరిశ్రమలు, ఆహార ప్రజాపంపిణీశాఖల మంత్రి పీయూష్‌గోయల్ కుటుంబంతో కలసి మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 'సూపర్ సిక్స్' పథకాలతో జనంలోకి తెలుగుదేశం 'అధిపతి'

**వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అడుగులు.. పార్టీ శ్రేణుల సన్నద్ధం.. ప్రజల్లో చైతన్యమే లక్ష్యం !!**

**- యువతకు ప్రాధాన్యత.. పనిచేసేవారికే ఛాన్స్ !!**



కుప్పం, ప్రభాతవార్త

2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని విజయతీరాలకు చేర్చడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అడుగులు వేస్తున్నారు. ఇందుకు గాను గత జూన్ నెలలో రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడులో ప్రకటించిన 'సూపర్ సిక్స్' సంక్షేమ పథకాల ఫార్ములాతో జనంలో అడుగుపెడుతున్నారు. అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలకు మరో పది నెలల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోను రానున్న ఎన్నికల సంగ్రామంలో గెలుపు వాకిలి తలుపు తట్టి మరలా శాసనసభలో అడుగుపెట్టాలనే దృఢ నిశ్చయంతో ముందుకు సాగుతున్నారు. 72 ఏళ్ల వయసులోను 'నవయువకుడి'లా పార్టీని అధికారంలో తేవాలని రాజకీయ అపర చాణక్యుడిగా ఖ్యాతిగాంచిన చంద్రబాబు అహర్నిశలు పార్టీ కోసం కష్టపడుతూ పార్టీ శ్రేణులను ఎన్నికల యుద్ధానికి సన్నద్ధం చేసే దిశగా చర్యలు చేపడుతున్నారు. మరోపక్క అధికార వైఎస్సార్సీ పాలనపై నిప్పులు చెరుగుతూ ప్రజల్లో చైతన్యం తేవాలని కృతనిశ్చయంతో ముందుకుసాగుతున్నారు.

**భవిష్యత్తుకు గ్యారంటీ పేరిట ఆర్నెల్లు జనంలో :**

తెలుగుదేశం పార్టీని అధికారంలో తెచ్చేందుకు 'భవిష్యత్తుకు గ్యారెంటీ' పేరిట తెదేపా అధినేత చంద్రబాబునాయుడు మహానాడులో ప్రకటించిన మహాశక్తి, అన్నదాత పథకం, యువగళం , బిసిలకు రక్షణ చట్టం, ఇంటింటికీ మంచినీరు, పూర్ టు రిచ్ పథకాలను ఆర్నెల్లకాలం పాటు ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని అధినేత చంద్రబాబునాయుడు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ పథకాలతో మహిళలు, యువతులు, రైతులు, నిరుద్యోగులు, బిసి వర్గాలు, పేదలకు మంచి జరుగుతుందని ఆ పథకాలతో కలిగే లబ్ధిని ప్రజలకు వివరించి వారు తెదేపాకు మద్దతు పలికేలా పార్టీ శ్రేణులకు తగు సూచనలు ఇవ్వనున్నారు. మరో పక్క పార్టీలో యువతకు తగు ప్రాధాన్యత ఇస్తూ వారిని మరింత ముందుకు నడిపించనున్నారు. పార్టీకి యువత ఎంతో కీలకమని ఇప్పటికే చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు.

**ఎన్నికలకు సమాయత్తం చేసేలా అడుగులు :**

రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎన్నికలు ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులను అధినేత చంద్రబాబునాయుడు సమాయత్తం చేస్తున్నారు. గత తెలుగుదేశం పార్టీ పాలనలో జరిగిన అభివృద్ధిని ఇదివరకే ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరించి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమం ముగిసిన వెంటనే మరోమారు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంతో పార్టీ శ్రేణులను ప్రజల వద్దకు పంపించనున్నారు. పార్టీలో ఉన్న అసంతృప్త నేతలతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ పార్టీ కోసం కలసికట్టుగా పనిచేయాలని ఆదేశాలు జారీ చేస్తూ ముందుకు సాగుతున్నారు.

**ఉమ్మడి జిల్లాలో దాదాపు సీట్లు ఖరారు :**

వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ తరపున ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో దాదాపు సీట్లు ఖరారయ్యాయని తెలుస్తోంది. కుప్పం నుంచి తెదేపా అధినేత చంద్రబాబునాయుడు, పలమనేరు నుంచి మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, చం ద్రగిరినుంచి పులివర్తి నాని, శ్రీకాళహస్తినుంచి బొజ్జల సుధీర్‌రెడ్డి, పుంగనూరు నుంచి చల్లాబాబురెడ్డి, పీలేరు నుంచి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, నగరినుంచి గాలి భానుప్రకాష్, తంబళ్లపల్లి నుంచి శంకర్ యాదవ్ పేర్లు దాదాపు ఖరారేనని సమాచారం. ఇక పూతలపట్టునుంచి డా॥ మురళీకృష్ణ, చిత్తూరునుంచి ఎఎస్ మనోహర్, జిడి నెల్లూరు నుంచి థామస్, తిరుపతి నుంచి సుగుణమ్మ, మదనపల్లి నుంచి దొమ్మలపాటి రమేష్, సత్యవేడు నుంచి మాజీ ఎమ్మెల్యే హేమలత కుటుంబీకులు సీటు ఆశిస్తున్నట్లు సమాచారం. కుప్పం పర్యటనలోనే ఈ సీట్ల అంశంపై అధినేత ఆయా నేతలతో చర్చించనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

### నేటినుంచి కుప్పంలో చంద్రబాబు పర్యటన !!

*కుప్పం, జూన్ 13 ప్రభాతవార్త*

*తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సిఎం చంద్రబాబునాయుడు బుధవారం నుంచి మూడు రోజులపాటు కుప్పంలో పర్యటించనున్నారు. బుధవారం ఉదయం హైదరాబాదునుంచి బయలుదేరి 12గంటలకు బెంగళూరులోని తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ నివాసంకు వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదిస్తారు. అనంతరం 12.10గంటలకు బెంగళూరునుంచి రోడ్డుమార్గంలో బయలుదేరి 3గంటలకు కుప్పం చేరుకుంటారు. కుప్పంలోని బిసిఎన్ కళ్యాణ మండపంలో 3-7గంటల మధ్య పార్టీ నేతలతో సమావేశమవుతారు. అనంతరం ఆర్అండ్‌బి అతిథిగృహంకు చేరుకుంటారు.*

### శ్రీచెంగాళమ్మకు

# శయనసేవ అలంకారం





**శయనసేవ అలంకారంలో శ్రీచెంగాళమ్మ, ముత్యాలచీర అలంకారంలో అమ్మణ్ణి**

సూళ్లూరుపేట, జూన్ 13 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాతా పరమేశ్వరిదేవికి నిర్వహిస్తున్న తిరునాళ్లలో భాగంగా మంగళవారం అమ్మణ్ణి భక్తులకు శయనసేవ అలంకారంలో దర్శనమిచ్చింది. ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డిలు శయనసేవ అలంకారంలో ఉన్న అమ్మణ్ణి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీచెంగాళమాత పరమేశ్వరిదేవి ముత్యాల చీర అలంకారంతో ప్రత్యేకంగా దర్శనమిచ్చింది. అమ్మణ్ణిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. భక్తుల రద్దీకి తగినట్లుగా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

సూళ్లూరుపేట శ్రీచెంగాళమ్మ తిరునాళ్లలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సినీ హీరోయిన్ నేహాశెట్టి, సినీ ప్లేబ్యాక్ సింగర్ ధనుంజయ బృందంచే పాటకచ్చేరితో పాటు సమీరా భరద్వాజ్, సంగీత విభావరి, పద్మశ్రీ అవార్డు గ్రహీత తెలంగాణ ఫోక్స్ గాయకుడు మొగిలయ్య పాటకచ్చేరి, గల్లీ బాయ్స్ సద్దాం బృందంచే హాస్యవల్లరి, చిట్టి డాన్స్‌మాస్టర్ బృందంచే ప్రత్యేక నృత్యాలు, జూనియర్ చిరంజీవి కరిముల్లా బృందంచే సినిమా పాటలకు డాన్సులు, ఈ కార్యక్రమాలకు యాంకర్‌గా సినీ యాంకర్ స్వాతి వ్యవహరించారు.

## లబ్దిదారులకు సాంఘీక సంక్షేమ పథకాలు అందాలి

### -రాష్ట్ర మంత్రి మెరుగు నాగార్జున

తిరుపతిరూరల్, జూన్13 ప్రభాతవార్త:

సాంఘిక సంక్షేమ శాఖ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి మెరుగు నాగార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పద్మావతి అతిథి గృహంలో జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికార అధికారులు, సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు, ఎస్సీ కార్పోరేషన్ ఈడి, గురుకుల పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్లు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాలతో మంత్రి సమీక్షించారు. ప్రభుత్వం ఎస్సీలకు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు సాంఘిక సంక్షేమ అధికారుల ద్వారా అర్హులైన లబ్దిదారులకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. వసతి గృహాల నిర్వాహణ,, పరీక్ష ఫలితాలపై సమీక్ష నిర్వహించగా పదోవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశలో ఇప్పటి నుండే ప్రణాళికబద్దంగా చర్యలు చేపట్టాలని సంక్షేమ అధికారులకు సూచించారు. కళాశాల వసతి గృహాలపై ప్రత్యేక శ్రద్ద వహించాలని, వసతి గృహ అధికారులు, వసతి గృహం వద్దనే నివాసం ఉండేలా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు.

## పేదల అభివృద్ధే లక్ష్యంగా సిఎం జగన్ పాలన

### - డిప్యూటీ సిఎం నారాయణస్వామి



**పరివర్తన లబ్దిదారులకు మెగా చెక్కును అందిస్తున్న డిప్యూటీ సిఎం నారాయణస్వామి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జెసి పి.శ్రీనివాసులు తదితరులు.**

చిత్తూరు, జూన్ 13 ప్రభాతవార్త:

నిరుపేద ప్రజల అభివృద్ధే లక్ష్యంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని డిప్యూటీ సిఎం నారాయణస్వామి అన్నారు. జాయింట్ కలెక్టర్ మీటింగ్ హాలులో మంగళవారం డిప్యూటీ సిఎం నారాయణస్వామి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మీ, డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీలతో కలిసి జిడినెల్లూరు నియోజకవర్గ పరిధిలోని కార్వేటినగరంలో నాటు సారా వృత్తిని జీవనంగా చేసుకొన్న వారికి ఆ వృత్తి నుండి బయట పడటానికి నిర్వహించిన పరివర్తన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు అభివృద్ధి చెందాలనేదే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశమన్నారు. తరతరాలుగా నాటు సారా తయారు చేసి ఇబ్బందులు, అవమానాలు పడుతున్న పేదల జీవితాల్లో వెలుగులు నింపాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. సారా తయారీని మాన్పించి మీలో మార్పు రావడానికి సిఎంతో చర్చించడం జరిగిందని, సిఎం సానుకూలంగా స్పందించి అందరికి రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కుటుంబంలోని పిల్లలు విద్యావంతులైతే ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని భావించి సిఎం వైఎస్ జగన్ విద్యకు అత్యదిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 45-60 సంవత్సరాలలోపు మహిళలకు వైఎస్ఆర్ ఆసరా ద్వారా 18,750 రూపాయలు, చిన్న వ్యాపారులు వ్యాపారం చేసుకోవడానికి వైఎస్ఆర్ చేయూత కార్యక్రమం ద్వారా 10 వేల రూపాయలు అందిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ పేదల అభివృద్ధికి సిఎం వైఎస్ జగన్ బంగారుబాట వేస్తున్నారన్నారు. సారా తయారీ వల్ల ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వీరి ఆర్థిక ప్రగతి కోసం డిఆర్‌డిఎ ద్వారా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. జెసి శ్రీనివాసులు మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. పరివర్తన కార్యక్రమంను సద్వినియోగం చేసుకొని నాటు సారా తయారీకి దూరంగా వుండి చట్టబద్ద పనులతో ఆర్థికంగా ఎదగాలని జెసి కోరారు.











## శివయ్య సేవకు భక్తుల రద్దీ

### అభిషేకాలకు పెరుగుతున్న ఆదరణ



శ్రీకాళహస్తి, జూన్ 13 ప్రభాతవార్త

దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. మంగళవారం ఆలయం భక్తులతో కిట కిట లాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సోమవారం 25వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు. మంగళవారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు. ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది. ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 1982 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగు వేల ఐదు వందల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది.









## కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



గుడిపాల, మే 13 ప్రభాతవార్త: కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల లను తీర్చిదిద్దడమే లక్ష్యంగా సిఎం వైఎస్ జగన్మో హన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. నరహరిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరు అయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్ విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారని, నాడు-నేడు కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలకు నూతన హంగులు తీసుకువస్తున్నారని, ప్రతి నిరుపేద విద్యార్థి కచ్చితంగా విద్య చదవాలనే లక్ష్యంతో అమ్మఒడి కార్యక్రమంను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రసాద్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్, ఎంపిడిఓ ఉపేంద్ర, నాయకులు రజనీకాంత్, శింబు, సాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తవణంపల్లె మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

తవణంపల్లె, జూన్ 13 ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ మంగళవారం మండలంలో క్షేత్రస్థాయిలో సుడిగాలి పర్యటన నిర్వహించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుతెన్నులను పరిశీలించారు. ఈసందర్భంగా నల్లిశెట్టిపల్లె గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి సచివాలయంలో సంక్షేమ పథకాలకు అర్హులు, అనర్హుల జాబితాను ప్రదరి ్శంచాలని, సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. రైతు భరోసా కేంద్రంను పరిశీలించి రైతులకు అందుతున్న సేవలను పరిశీలించారు. కొత్తగొల్లపల్లె ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, నల్లిశెట్టిపల్లె గ్రామ ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పనులను తనిఖీ చేస్తూ నాడు- నేడు పనులు నాణ్యతగా వుండే విధంగా చూడాలన్నారు. అలాగే మండల కేంద్రం తవణంపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మోదలపల్లె జగనన్న హౌసింగ్ లేఅవుట్‌ను పరిశీలించారు. కలెక్టర్ వెంట తమశీల్దార్ సుశీల, ఎంపీడీఓ హరిప్రసాద్‌రెడ్డి, ఎంఈఓ శంకరయ్య, వ్యవసాయాధికారి జి.ప్రవీణ్, ఉపాధి ఏపీఓ లలిత, వెలుగు ఏపీఎం రవి, హౌసింగ్ డీఈ సుబ్రమణ్యం ఏఈ శ్రీధర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఈశ్వర్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణలతో పాటు పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కార్వేటినగరం వృద్ధులకు వస్త్రదానం

కార్వేటినగరం,జూన్ 13 ప్రభాతవార్త:



కార్వేటినగరం రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాంధీఆశ్రమంలోని వృద్ధులకు వస్త్రదానం, అన్న దానం నిర్వహించారు. నాగలాపురంలో పంచాయితి సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్న నాగర త్నం తండ్రి దామోదరందాస్ జ్ఞాపకార్థం 34 మంది వృద్ధులకు చీరలు,పంచెలు,టవల్‌లు, పండ్లు,అన్నదానం చేశారు. నాగరత్నమ్మ వృద్ధులకు ప్రతి ఏడాది దానం చేయడం అనవాయితీగా జరుగుతుంది.కార్యక్రమంలో భర్త గోవిందరెడ్డి,కార్వేటినగరం పంచాయితి సిబ్బంది,సూపర్‌వైజర్ ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

## తేదేపా బిసి సెల్ అధ్యక్షుడిగా పోలూరు



శ్రీకాళహస్తి, జూన్ 13 ప్రభాతవార్త: పట్టణ తెలుగుదేశం పార్టీ బిసిసెల్ అధ్యక్షుడిగా పోలూరుశ్రీనివాసులురెడ్డిని నియమిస్తూ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి ఉత్తర్వులను జారీచేసినట్లుతెలిపారు. ఈసందర్భంగా పోలూరుశ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తామని రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలుపుకు కృషిచేస్తామన్నారు. అనంతరం పోలూరుశ్రీనివాసులురెడ్డికి పలువురు ధన్యవాదాలు తెలిపారు.

## సంక్షేమ పథకాల అమలు సిఎం జగనన్నతోనే సాధ్యం

- ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్



రామకుప్పం, జూన్ 13 ప్రభాతవార్త సంక్షేమ పథకాల అమలు సిఎం జగనన్నతోనే సాధ్యమని ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బందార్లపల్లి పంచాయతీ బిరుగుండ్లపల్లి, నక్కబా లేపల్లి, బిరుగుండ్లపల్లి తాండాల్లో గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్రమంను ఆయన చేపట్టారు. పేదలకు వైకాపా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కలిగిన లబ్దిని వివరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో కుప్పం ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే కుప్పాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ బాబురెడ్డి, ఎంపిపి సుబ్రమణ్యం, జడ్పీటిసి నితిన్‌రెడ్డి, సర్పంచ్ రాజగోపాల్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

వి.కోట, జూన్ 13 ప్రభాతవార్త మండలంలోని కోటనక్కనపల్లి సమీపంలో గల చెరువులో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడికి సుమారు 35-40ఏళ్ల వయసు ఉంటుంది. మృతుడు పసుపు రంగు ఫుల్‌షర్ట్, బ్లూకలర్ లుంగీ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని వి.కోట పోలీసులు పలమనేరుకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ద్రవిడ ఉద్యోగుల సమ్మెకు కార్మిక సంఘం.. తెదేపా నేతల మద్దతు

కుప్పంరూరల్, జూన్ 13 ప్రభాతవార్త



ద్రవిడ వర్సిటీ తాత్కాలిక ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబుల్‌రాజు, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, తెదేపా నేతలు మద్దతు పలికారు. మంగళవారం సమ్మె శిబిరం వద్దకు చేరుకున్న వారు ప్రసంగించారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై ఇదివరకే గవర్నర్‌కు లేఖ రాశానని అధికారులు కూడా సమస్య పరిష్కారంకు హామీ ఇచ్చారని లేకుంటే రాష్ట్రస్థాయిలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నేత గోపీనాథ్, నేతలు డా॥ వెంకటేష్, సత్యేంద్రశేఖర్, త్రిలోక్, మంజునాథ్, ప్రతాప్, కన్నన్, కౌన్సిలర్లు సోమశేఖర్, వేలు తదితరులు పాల్గొన్నారు.

## వాయు కాలుష్యం కట్టడికి చర్యలు

- మున్సిపల్ స్టాండింగ్ కమిటీ సమావేశం తీర్మానం

చిత్తూరు, జూన్ 13 ప్రభాతవార్త:



చిత్తూరు నగర పరిధిలో వాయు కాలుష్యం కట్టడి చేయడానికి పక్కా చర్యలు చేపట్టాలని మేయర్ అముద, కమీషనర్ డాక్టర్ జె.అరుణ పేర్కొన్నారు. మేయర్ అముద అధ్యక్షతన మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వాయు కాలుష్యం తగ్గించే చర్యల్లో భాగంగా మిషన్ లైఫ్ కార్యక్రమంలో మున్సిపాల్టీ వినియోగిస్తున్న పెట్రోల్, డిజీల్ కార్ల స్థానంలో రెండు ఎలక్ట్రికల్ కార్లను కొనుగోలు చేయాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ గోవర్ధన్, ఎంఇ వెంకటప్రసాద్, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఎసిపి రామకృష్ణుడు, మేనేజర్ ఉమామహేశ్వర్‌రెడ్డి, సిఎంఎం గోపి, ఇతర అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుండి మహాభారత ఉత్సవాలు

పెనుమూరు, జూన్ 13 ప్రభాతవార్త: పెనుమూరు సమీపంలోని పులిగుండు వద్ద బుధవారం నుండి ఈ నెల 28వ తేదీ వరకు మహాభారత ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త ప్రతాప్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలు స్థానికులు, రాష్ట్ర ప్రభుత్వ విదేశీ వ్యవహారాల సలహాదారులు, మాజీ ఎంపి జ్ఞానేంద్రరెడ్డి, వైకాపా మండల కన్వీనర్ మహాసముద్రం సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## జగనన్న విద్యాకానుక విద్యార్థులకు వరం



: ఎంపీపీ బండి నాగరాణి

వెదురుకుప్పం, జూన్ 13 ప్రభాతవార్త : ప్రభుత్వం ఉన్నత ఆశయంతో విద్యాభివద్ధి కొరకు అందజేస్తున్న జగనన్న విద్యా కానుక కిట్లు విద్యార్థులకు వరమని ఎంపీపీ బండి నాగరాణి పేర్కొన్నారు. పాఠశాలల పున:ప్రారంభం పురస్కరించుకుని ప్రభుత్వం పంపిణీ చేస్తున్న విద్యా కానుకను మంగళవారం వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పంపిణీ చేశారు. సర్పంచ్ శిల్పా,జడ్పీటిసి సభ్యులు చలం పాళ్యం సుకు మార్, ఎంపీటీసీ సభ్యురాలు పుత్తూరు రాధిక పురంధర్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు, స్థానికులు హనుమం త రెడ్డి, నరసింహ రెడ్డి, పాఠశాల కమిటీ ఛైర్మెన్ మునిక్రిష్ణయ్య, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

- ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్



కుప్పం, జూన్ 13 ప్రభాతవార్త తెదేపా అధినేత, మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనను జయప్రదం చేయా లని ఎమ్మెల్సీ, కుప్పం టిడిపి సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత గోపీనాథ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు రాజ్‌కుమార్ కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీ నేతలు, కార్యకర్తలతో ఈపర్యటనలో అధినేత అన్ని విషయాలు కూలంకుషంగా చర్చించనున్నారన్నారు. కార్యకర్తలతో భేటీకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అధినేత పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, నేతలు త్రిలోక్, డా॥ వెంకటేష్, మంజునాథ్,రవి, డికెపల్లి మణి, నబీ ఉల్లా,ఆర్ఆర్ రవి, కాణిపాకం వెంకటేష్, కౌని ్సలర్లు సోమశేఖర్, జిమ్‌దాము,వేలు, జాకీర్, సెల్వరాజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**శాంతిపురం :** ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు కుప్పం పర్యటన విజయవంతం చేయాలని చంద్రబాబు కార్యదర్శి మనోహర్ కోరారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పంలో జరిగే బహిరంగసభను జయప్రదం చేయాలన్నారు. బుధవారం కర్ణాటక సరిహద్దుల్లో అధినేతకు ఘనస్వాగతం పలకాలని కోరారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, నేతలు జనార్ధనరెడ్డి, ఎల్.జయరాంరెడ్డి, నాగరాజు, ఉయ్యాల జయరాంరెడ్డి, కేశవులు, రమేష్, శివ, మణి, గోవిందరాజులు, రాజారెడ్డి, గోపాల్, అనసూయ పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్

కుప్పంరూరల్, జూన్ 13 ప్రభాతవార్త



వార్డు సచివాలయాల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ ఆదేశించారు. మంగళవారం మున్సి పల్ పరిధి 7,8 వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో జరిగిన సమీక్షా సమావేశంలో ఛైర్మన్ మాట్లాడారు. ప్రజలనుంచి వచ్చే వినతులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. సచివాలయ వ్యవస్థను సిఎం జగనన్న ఓ మంచి ఆశయంతో ప్రారంభించారని ఉద్యోగులు కూడా నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అనంతరం కౌన్సిలర్లు నాగరాజు, గణపతి పలు సమస్యలను ఛైర్మన్‌కు వివరించగా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాజ్‌కుమార్, సలహాదారు వెంకటరామయ్య పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనకరంగా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



నాయుడుపేట, జూన్ 13 ప్రభాతవార్త సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మంగళవారం నాయుడుపేట మండలం పుదూరు గ్రామ సచివాలయం పరిధిలోని గొర్రపల్లిగుంట, మిట్టకండ్రిగ, అత్తలపాలెం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి బుక్‌లెట్లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీచెంగాళమ్మను దర్శించుకున్న పనబాక దంపతులు

సూళ్లూరుపేట, జూన్ 13 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరిదేవిని కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి, ఆమె భర్త పనబాక కృష్ణయ్యలు మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన పనబాక దంపతులకు ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డిలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, కళత్తూరు రామ్మోహన్‌రెడ్డి, చిట్టేటి పెరుమాళ్లు, ఎస్ఎన్ మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలి

- గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్

గూడూరు, జూన్ 13 ప్రభాతవార్త



విద్యతో పాటే క్రమశిక్షణ, సేవా భావం కలిగి ఉండాలని, కష్టపడితే ఏ లక్ష్యాన్ని అయినా చేరుకోవచ్చని గూడూరు ఆర్డీఓ మీసాల కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని తెలిపారు. అలాంటి వారు కష్టపడి చదివినప్పుడు ఏదైనా సాధించవచ్చన్నారు. సమాజంలో పేదరికాన్ని ఎదిరించాలంటే విద్య ప్రధాన మార్గమని, దీనికి మంచిన ఆయుధం మరొకటి లేదన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పిల్లలను క్రమశిక్షణతో పెంచి విద్యాబుద్ధులు నేర్పించి దిశానిర్దేశం చేయాలన్నారు. నేడు విద్య ప్రపంచీకరణ దిశగా సాగుతోందని, ఉన్నత చదువులు చదవడానికి విద్యార్థికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నతస్థాయి ప్రమాణాలతో చదువులు చెప్పేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు.

## ఏఓకు ఘన సన్మానం

గూడూరు, జూన్ 13 ప్రభాతవార్త



ప్రజల మన్ననలు, తోటి ఉద్యోగుల మన్ననలు పొందిన ఏఓ స్వర్ణని గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ అభినందించారు. సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏఓ స్వర్ణ సాధారణ బదిలీ అవుతున్న సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు. ఆమెను ఘనంగా శాలువాతో సన్మానించారు. నూతన ఏఓగా బాధ్యతలు స్వీకరించిన విజయలక్ష్మికి గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ ఘనస్వాగతం పలికారు.ఆర్డీఓ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మంచి ప్రణాళికతో, సరైన తీరుతో పనులు చేశారని చెప్పారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏఓగా విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరించారని, ఆమె ఆత్మకూరు డివిజన్ కలువాయి మండలంలో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారని ఆర్డీఓ తెలిపారు. అదే క్రమంలో చిల్లకూరు మండలంలో తహసీల్దార్‌గా, ఆర్డీఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏఓ స్వర్ణ ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆత్మకూరు డివిజన్ కలువాయి తహసీల్దార్‌గా బదిలీ అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తక్షణమే సమస్యకు పరిష్కారం చూపాలి

- మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్



గూడూరు, జూన్ 13 ప్రభాతవార్త గూడూరు జర్నలిస్ట్ కాలనీలో నకిలీ విలేఖరులకు మంజూరు చేసిన ఎన్ఓసీలు రద్దు చేయాలంటూ జర్నలిస్టులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండోరోజూ కొనసాగాయి. మంగళవారం ఈ దీక్షలకు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, బీజేపీ, జనసేన నాయకులు మద్దతు తెలిపారు. దీక్షలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పునాదిలాంటి మీడియా రోడ్డెక్కాల్సి రావడం దురదృష్టకరమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. జర్నలిస్ట్ కాలనీలో అధికార పార్టీ నాయకులు, అధికారుల పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. గూడూరు జర్నలిస్టులకు శాశ్వత ప్రాతిపదికన న్యాయం చేయాలన్నారు. 60 మంది జర్నలిస్టులు న్యాయం కోసం పోరాడుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. బీజేపీ నాయకులు నర్రా సంజీవనాయుడు, జనసేన పట్టణ అధ్యక్షులు ఇంద్రవర్ధన్, ప్రధాన కార్యదర్శి విష్ణు, చిరంజీవి యువత ప్రతినిధి నయీమ్ మాట్లాడుతూ నకిలీ విలేఖరులకు మంజూరు చేసిన ఎన్ఓసీలు రద్దు చేసే వరకు జర్నలిస్టులు చేసే పోరాటానికి తమ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, పి.శ్రీనివాసులు, అమరయ్యనాయుడు, రావుల శివప్రసాద్‌గౌడ్, చంద్రమౌళి, నటశేఖర్, సాయి, బీజేపీ నాయకులు సాంబయ్య, సురేష్, వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు వంశీ, కార్యదర్శులు సనత్, శంకర్, శివ, గని తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో విక్రమ్ విద్యార్థుల ప్రతిభ

నాయుడుపేట, జూన్ 13 ప్రభాతవార్త



మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన ఇంటర్మీడియట్ ఇంప్రూవ్‌మెంట్, సప్లిమెంటరీ పరీక్షల ఫలితాల్లో విక్రమ్ కాలేజి విద్యార్థులు ఘన విజయం సాధించారు. జూనియర్ ఎంపిసిలు ఎస్‌కె సుమియ 470 మార్కులకు 464, ధనుష్ 452, జూనియర్ బైపీసీలో లయశ్రీ 433, ఎస్.వాణి 416, సిఇసిలో 360 మార్కులు సాధించారు. ఇంతటి ఘన విజయం సాధించిన తమ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి కళాశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు.

## అర్చకులకు పురోహితులకు స్వయంపాక సమర్పణ

వాకాడు, జూన్ 13 ప్రభాతవార్త



మండల పరిధిలోని బాలిరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ప్రవాస భారతీయులు మోటూరి ఆశ్చర్యచకిత జన్మదినోత్సవం సందర్భంగా కోట, వాకాడు, చిట్టమూరు మండలాలలోని 12 మంది అర్చకులకు, పురోహితులకు 30 వేల రూపాయిలు విలువ చేసే ఫల సరకులు కూరగాయలను వాకాడు సొసైటీ ఛైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి చేతులు మీదుగా పంపిణీ చేసారు. కొడవలూరు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ జన్మదినోత్సవాలను పురస్కరించుకుని ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు చేసుకోవడం ముదావహమని తక్కువ ఆదాయాలు అత్యల్ప జీతాలతో జీవనాలను కొనసాగిస్తున్న అర్చకులు, పురోహితులకు చేయూతనందించాలనే దాతల పెద్ద మనసుకు హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేస్తున్నామన్నారు. సంస్థ ప్రతినిధి దీవి అనంత బాబు మాట్లాడుతూ ప్రవాస భారతీయులు రామిరెడ్డి వెంకటరామి రెడ్డి హైమావతమ్మ దంపతుల కుమారుడు, కుమార్తె మధుకిరణ్ రెడ్డి, లావణ్యల స్ఫూర్తితో నిర్వహించబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు ఆర్థిక సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని చేయడం సంతోషంగా ఉందని, సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శేషాద్రి శర్మ, నరేష్ కుమార్ శర్మ, పవన్ కుమార్ శర్మ, సాయిబాబా స్వామి, సుబ్రమణ్యం శర్మ, రవికుమార్ శర్మ, చలపతి, నందకుమార్, విగ్నేష్ శర్మ, ఆనంద మోహన్ కుమార్, శివశంకర్ శర్మ, శ్రీరామసేన సభ్యులు హరీష్, శివకుమార్, గురుప్రసాద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐరాల ఎంపిడీఓగా నాగరాజు బాధ్యతల స్వీకరణ

ఐరాల, జూన్ 13 ప్రభాతవార్త: ఐరాల మండల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నాగరాజు సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఐరాల ఎంపిడీఓగా పనిచేస్తున్న నిర్మలాదేవిని నెల్లూరు జిల్లాకు బదిలీ చేస్తూ, ఇక్కడకు పీలేరు ఎంపిడీఓ కార్యాలయంలో ఏఓగా విధులు నిర్వహిస్తున్న నాగరాజును పదోన్నతిపై ఎంపిడీఓగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈమేరకు ఆయన సోమవారం సాయంత్రం ఎంపిడీఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

## పంచాయతీరాజ్ కమీషనర్‌ను కలసిన జడ్పీ సిఇఓ

చిత్తూరు, జూన్ 13 ప్రభాతవార్త:



ఎంజిఎన్ఆర్ఇజిఎ ప్రోగ్రాం రీజినల్ లెవల్ సమావేశంలో పాల్గొనడానికి తిరుపతికి విచ్చేసిన పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ కమీషనర్ ఎ.సూర్యకుమారిని మంగళవారం జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి పద్మావతి అతిథిగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి పంచాయతీరాజ్ కమీషనర్ సూర్యకుమారికి పుష్పగుచ్ఛం అందించి జిల్లాలో జిల్లా పరిషత్ పరిధిలో అమలు జరుగుతున్న పలు కార్యక్రమాలను ఆమెకు వివరించారు.

## విద్యకు సిఎం వైఎస్ జగన్ అత్యధిక ప్రాధాన్యత

- డిప్యూటీ సిఎం నారాయణస్వామి



పాలసముద్రం, జూన్ 13 ప్రభాతవార్త: సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని డిప్యూటీ సిఎం నారాయణస్వామి పేర్కొన్నారు. మండలంలోని కృష్ణజిమ్మాపురం పంచాయతీలో మంగళవారం ఎంపిపి శ్యామల ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కృష్ణజిమ్మాపురం ఎంపిపి పాఠశాల, ఎస్ఆర్ఆర్ కండ్రిగ జడ్పీ ఉన్నత పాఠశాలలో డిప్యూటీ సిఎం నారాయణస్వామి విద్యార్థులకు జగనన్న విద్యా కానుక అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం నారాయణస్వామి మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్ విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా వుండాలని, నిరుపేదరికంతో ఎవరు విద్యకు దూరం కాకుడదని భావించి విద్యార్థుల భవిష్యత్తు కోసం పలు పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్యామల, వైకాపా మండల అధ్యక్షుడు తులసీ యాదవ్, వైస్ ఎంపిపి శేఖర్‌మండడి, జడ్పీటీసీ అన్బుగలన్, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శివప్రకాష్‌రాజు, తహసిల్దారు బాబు, ఎంపిడిఓ ప్రేమ్‌రాజ్‌కుమార్, ఎంఇఓ రాజేంద్రప్రసాద్, ఎస్ఐ సురేష్, వ్యవసాయ శాఖ ఎఓ ఢిల్లీ ప్రసాద్, ట్రాన్స్‌కో ఎఇ వరదరాజులు, పంచాయతీ సెక్రటరీ జయశంకర్, హెడ్మాస్టర్ మనోహర్‌నాయుడు, ఆర్‌బికె ఛైర్మన్ పోలయ్య, వైకాపా సీనియర్ నాయకురాలు ఇందిరమ్మ, నాయకులు సుమన్‌రాజు, చందర్‌రాజు, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓగా మధుసూధన్‌రెడ్డి

బంగారుపాళ్యం, జూన్ 13 ప్రభాతవార్త:



బంగారుపాళ్యం ఎంపిడిఓగా మధుసూధన్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన విజయవాడలోని సచివాలయం నుండి బదిలీపై బంగారుపాళ్యం ఎంపిడిఓగా వచ్చారు. ఇక్కడ ఇన్‌ఛార్జీ ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న హరిప్రసాద్‌రెడ్డిని బంగారుపాళ్యం ఇఓఆర్డీగా నియమించారు. ఎంపిడిఓ మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పరమైన సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందేలా చూస్తానన్నారు. ప్రజాప్రతినిధుల సహకారంతో మండల అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు.

## టిడిపి పాలనలోనే బిసీలకు పెద్దపీట

బంగారుపాళ్యం, జూన్ 13 ప్రభాతవార్త:



తెలుగుదేశం పరిపాలనలోనే బిసీ వర్గాలకు పెద్దపీట వేయడం జరిగిందని మాజీ రాష్ట్ర కల్లుగీత కార్మికుల సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ తాత జయప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం నలగాంపల్లిలో చిత్తూరు పార్లమెంటు బిసీ సాధికార అధ్యక్షులు బుస్సా నాగరాజు ఇంటికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జయప్రకాష్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో కల్లుగీత కార్పొరేషన్ ద్వారా 105 కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు. ప్రస్తుతం వైకాపా పాలనలో 56 బిసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా నిధులు మంజూరు చేయలేదన్నారు. ఈ కార్పొరేషన్లలో కేవలం కుర్చీలు, బల్లలు తప్ప ఎలాంటి నిధులు లేక నిర్వీర్యం అయ్యాయని ఆరోపించారు. టిడిపి పాలనలో ప్రతి కల్లుగీత కార్మికుడికి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందేదన్నారు. ప్రమాదంలో మృతి చెందిన గీత కార్మికులకు ప్రభుత్వం వెంటనే బీమా చెల్లింపులు చేసేదన్నారు. త్వరల్లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం ఘన విజయం సాధించి సిఎంగా చంద్రబాబునాయుడు అధికారం చేపట్టనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్‌గౌడు, గోపినాథ్, బాలాజీగౌడు, రెడ్డప్పగౌడు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో విక్రమ్ విద్యార్థుల ప్రతిభ

శ్రీకాళహస్తి, జూన్ 12 ప్రభాతవార్త



ఇంటర్ అడ్వాన్స్‌డ్స్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల్లో విక్రమ్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేసినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి.చంద్రశేఖర్, కరస్పాండెంట్ మునిలక్ష్మిలు తెలిపారు. ఈసందర్భంగా ఎంపిసి గ్రూపులో వి.మోక్షిత 470 మార్కులకు 465 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మూడోస్థానం సాధించిందని ఎంఈసి గ్రూపులో సి.డింపుల్ 500 మార్కులకు గాను 483 మార్కులు సాధించి పట్టణంలో ప్రథమస్థానం, సిఈసిలో పి.స్వప్నప్రియ 500 మార్కులకు గాను 465 మార్కులు సాధించి కళాశాల ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. బైపిసిలో బి.సంధ్య 440 మార్కులకు గాను 428 మార్కులు సాధించి కళాశాల ప్రథమస్థానంలో నిలిచిందనారు. విద్యార్థినీ విద్యార్థులకు డైరెక్టర్ డాక్టర్ జి.చంద్రశేఖర్, కరస్పాండెంట్ కె.మునిలక్ష్మి మరియు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## సైబర్ క్రైం నేరాలపై పోలీసుల అవగాహన

తొట్టంబేడు, జూన్ 13 ప్రభాతవార్త



సైబర్ క్రైం నేరాలపై ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర తెలిపారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విక్రమ్ ఆదేశాల మేరకు మండలంలోని లింగమనాయుడుపల్లి గ్రామంలో ప్రజలకు సైబర్ క్రైం నేరాలు, ద్విచక్రవాహనాలు నడిపేటపుడు శిరస్త్రాణం ధరించాలని, రోడ్డు నియమనిబంధనలు పాటించాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవ్వరైనా ఫోన్‌చేసి ఆధార్‌కార్డు నంబర్, ఓటిపిచెప్పమనిచెబితే ఎవ్వరు కూడా చెప్పకూడదని తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఎవ్వరు కనిపించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలన్నారు.

## టుటౌన్ సిఐ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీ

తొట్టంబేడు, జూన్ 13 ప్రభాతవార్త

విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలను టుటౌన్ సిఐ మల్లికార్జున ఆధ్వర్యంలో వాహనాల తనిఖీతో పాటు, ద్విచక్రవా హనాలను తనిఖీచేశారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేపట్టామన్నారు. అనం తరం సిఐ ఏరియా ఆస్పత్రి వద్ద వాహనాల తనిఖీ, పూతలపట్టు-నాయుడుపేట మార్గం లో వాహనాలను తనిఖీచేయడం చేపట్టారు. అనుమానాస్పదంగా వ్యక్తులు ఎవ్వరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకుసమాచారంఅందించాలన్నారు. ముఖ్యంగాయువతద్విచక్రవాహనాలనుఅధికవేగంతో నడుపుతున్నారనిదీన్నిఅదుపులోఉంచుతామన్నారు. విజిబుల్‌పోలీసింగ్‌లోభాగంగాతనిఖీలు చేపట్టినట్టు తెలిపారు.

## రూరల్ ఎస్ఐ బదిలి

శ్రీకాళహస్తిరూరల్, జూన్ 13 ప్రభాతవార్త

సుమారు రెండున్నర సంవత్సరాల పాటు శ్రీకాళహస్తి రూరల్ ఎస్ఐగా పని చేసిన వెంకటేష్ బదిలి అయ్యారు. ఆయన స్థానంలో కొత్తవారిని నియమించలేదు. వెంకటేష్‌ను పిచ్చాటూరుకు బదిలి చేసారు. సుమారు ఒరెండు సంవత్సరాలకు పైగా మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో తనదైన శైలిలో ఎలాంటి వివాదాల్లేకుండా పని చేసిన వెంకటేశ్ సేవలను పలువురు కొనియాడారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

రేణిగుంట, జూన్ 13 ప్రభాతవార్త:



రేణిగుంట మండలం గురవరాజుపల్లి రామకృష్ణాపురం క్రాస్ వద్ద మంగళవారం ఆర్టీసీ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో కల్యాణ్(23) అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీకాళహస్తి చెందిన కల్యాణ్ ద్విచక్రవాహనంపై రేణిగుంట వైపు నుంచి శ్రీకాళహస్తి వెళుతున్నాడు. అతను వెళుతున్న వాహనం గురవరాజుపల్లి రామకృష్ణాపురం సర్కిల్ వద్దకు చేరుకునే సరికి ఎదురుగా వస్తున్న వెంకటగిరి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. రేణిగుంట అర్బన్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు.

## చిన్నారులకు విద్యాకిట్‌ల పంపిణి

శ్రీకాళహస్తి, జూన్ 13 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయం సారథ్యంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుటకు ఆలయ సిబ్బంది కృషి అభినందనీయం అని అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్దనిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం తరువాత చిన్నారులను, వారి తల్లిదండ్రులను స్వామి అమ్మవార్ల దర్శనాలను ఏర్పాటు చేసారు. తరువాత 16కాళ్ళ మండపంలో చిన్నారుల తల్లిదండ్రులకు విద్యాకిట్‌లను చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అందించారు. ఈ కార్యక్రమాల్లో కొండూరు సునీత, రమాప్రభ, లక్ష్మీ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పేడుకు కొత్త తహాశీల్దార్



ఏర్పేడు(శ్రీకాళహస్తి రూరల్)జూన్ 13 ప్రభాతవార్త

ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలానికి కొత్త తహాశీల్దార్‌ను నియమించారు. ఇక్కడ పని చేస్తున్న తహాశీల్దార్ ఉదయ్‌కుమార్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళగా ఏర్పేడుకు కెవిబిపురంలో పని చేసిన ద్వారకనాథ్‌రెడ్డి వచ్చారు. మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## ప్రావర్టీ ఎక్స్‌పో 2023 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమన

తిరుపతి కలెక్టరేట్, జూన్ 13, ప్రభాతవార్త



తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్లో మంగళ వారం సాయంత్రం క్రెడాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాపర్టీ ఎక్స్ పో 2023 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు నెల 11,12, 13వ తేదీల్లో తిరుపతిలో జరగనున్న ప్రాపర్టీ షో బ్రోచర్‌ను భూమన కరుణాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో తిరుపతిలో వందలాది ఎకరాల విస్తీర్ణంలో స్థలాల రిజిస్ట్రేషన్ల నిలుపుదలకు ఉద్దేశిస్తూ ఇటీవల వెలువడిన 22/ఏ ఉత్తర్వులను ఉపసంహరింపజేసినందుకు భూమన కరుణాకర్ రెడ్డిని క్రెడాయ్ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ 22/ఏ ఉత్తర్వుల రద్దు విషయంలో ఎన్ని విమర్శలు ఎదురైనా పట్టించుకోలేదని ఈ సమస్యను పరిష్కరించడాన్ని సామాజిక బాధ్యతగా భావించానన్నారు. తిరుపతి మాస్టర్ ప్లాన్ రోడ్ల కింద 60 అడుగులు, 80 అడుగులు, 100 అడుగుల మేరకు, 18 రోడ్లను విస్తరించడం జరిగిందన్నారు. దీని వల్ల తిరుపతిలో మరో 3,800 ఎకరాల మేరకు స్థలాలు గృహ నిర్మాణ అవసరాల కింద అందుబాటులోకి వచ్చాయన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లకు మా కుటుంబ సభ్యుల పేర్లను పెట్టుకోలేదని, తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అనన్య సేవలు అందించిన దివ్య పురుషుల పేర్లనే పెట్టామన్నారు. దీన్ని ఒక కొత్త తిరుపతిగానే భావించాలన్నారు. క్రెడాయ్ కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తూ కొత్తగా చేపట్టే నిర్మాణాలకు స్వామి సేవలో తరించిన వారి పేర్లను పెట్టాలని సూచిస్తున్నానన్నారు. తిరుపతి గంగ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించడానికి సహకరించిన క్రెడాయ్ ప్రతినిధులకు మరొక సారి ధన్యవాదాలు తెలియజ ేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ అధ్యక్షుడు రాంప్రసాద్ రావు, చైర్మన్ శ్రీనివాసులు, కార్య దర్శి రాజేష్‌బాబు, కోశాధికారి రాజశేఖర్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి సహకా రంతోనే గత కొన్ని సంవత్సరాలుగా క్రెడాయ్ ఆధ్వర్యంలో ప్రాపర్టీ షోలు విజయవంతంగా నిర్వహి స్తున్నామని, ఇందుకు ఎప్పటికీ వారికి రుణపడి వుంటామని తెలిపారు. తిరుపతిలో రోడ్లు అభివృద్ధి చేసినఘనతభూమనకరుణాకర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌కే దక్కుతుందని ప్రశంసించారు.

## సమాజంలో వ్యవసాయ రంగానికే పెద్దపీట

-నగరపాలక కమీషనర్ హరిత

తిరుపతిరూరల్, జూన్13 ప్రభాతవార్త:



సమాజంలో ఎల్లవేళల వ్యవసాయ రంగానికే పెద్దపీట అని, వ్యవసాయ రంగంలో సాంకేతికత మరింత అభివృద్ధి చెంది, ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ విద్యార్థులపై ఉందని తిరుపతి నగరపాలక కమిషనర్ హరిత అన్నారు. శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాల వార్షికోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ హరిత మాట్లాడుతూ తిరుపతి వ్యవసాయ కళాశాలకు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందనిచ వ్యవసాయ కళాశాల నుంచి పలువురు ఐ.ఎ.ఎస్‌లు, ఐ.పి.ఎస్‌లతో పాటు గ్రూప్-1 స్థాయి అధికారులు ఉన్నారని తెలిపారు. వ్యవసాయ విద్యార్థులు రైతు సేవకులుగా సేవలు అందించాలన్నారు. మనం తింటున్న ఆహారంలో రసాయనాలు ఎక్కువగా ఉన్నాయని, పెద్ద సంఖ్యలో హెచ్చరికలు వస్తున్నాయని, ఈ నేపథ్యంలో ఆర్గానిక్ వ్యవసాయం మీద ప్రస్తుతం చర్చ జరుగుతుందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు శాస్త్రీయంగా రసాయనహిత ఆహార ధాన్యాలు, కూరగాయాలను సమాజానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఏఎస్పీ వెంకటరావు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ విద్యార్థులు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు చేస్తున్న కృషితో మనం వ్యవసాయ రంగంలో రాణిస్తున్నామని తెలిపారు. నాణ్యమైన కలుషితమైన ఆహారం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, ఆ దిశగా నిపుణులు మరింత వేగవంతంగా ఫలితాలు రాబటట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డీన్ డాక్టర్ సుధాకర్, అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, ఏడిఆర్ డాక్టర్ రమణ, డాక్టర్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 7గురు ఆర్టీసి ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

పుత్తూరు, జూన్ 13 ప్రభాతవార్త :



గత మే నెలకు సంబంధించి విధి నిర్వహణ లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచినందుకు ఆర్టీసి పుత్తూరు డిపోలో ఏడుగురు ఉద్యోగులు యాజమాన్యం నుంచి ప్రశంసలు అందుకున్నారు. మంగళవారం డిపోలో జరిగిన అభినందన సభలో ఎడిసి కె.సి.బాబు, డ్రైవ ర్లు ఎ.ఇ.ప్రసాద్, కరీముల్లా, ఎం.విజయ్ కుమార్, డి.చంద్రయ్య, ఎన్.అంకయ్య, గ్యారేజీలో ఎలక్ట్రీషి యన్ డి.గోవిందరాజులుకు డిపో మేనేజర్ ఎం.ఎస్.ప్రశాంతి ప్రశంసా పత్రాలను అందించారు. కార్య క్రమంలో యూనియన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అశ్వినీ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం

తిరుమల, జూన్ 13ప్రభాతవార్తప్రతినిధి:

తిరుమల అశ్విని ఆస్పత్రిలో బుధవారం ఉదయం రక్తదానశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్‌కుసుమకుమారితెలిపారు. ప్రపంచ రక్తదాన దినోత్సవంసందర్భంగా ఉదయం 9గంటల నుంచి రక్తదానం చేయవచ్చని చెప్పారు.

## ట్రాఫిక్ నిబంధనలు పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి

జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి

తిరుపతి క్రైం, జూన్ 13, ప్రభాతవార్త



ప్రజలు, వాహనదారులు రోడ్డు ప్రమాదాల భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పి పరమేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పోలీస్ అతిథి గృహం సమావేశ మందిరంలో తిరుపతి, తిరుమల ట్రాఫిక్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ముఖ్యంగా ప్రజల నిర్లక్ష్య ధోరణి తగదని అన్నారు. రోడ్డుపైకి వచ్చేప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన పెంచుకుని పద్ధతిగా నడుచుకోవాలన్నారు. ఫుట్ పాత్‌లపై అనవసరంగా ఆక్రమించుకుని ప్రజలకు ఇబ్బంది కల్గించే వారిపై కేసులు కూడా నమోదు చేయాలన్నారు. కమాండ్‌కంట్రోల్ రూమ్ నుండి సిసి కెమెరాల ద్వారా ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ రైడింగ్, వన్ వే వాటిని గుర్తించి ఇ చలానా వేయాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించే వారిని ఉపేక్షించరాదని అన్నారు. ముఖ్యంగా పోలీసు సిబ్బంది కూడా విధులు నందు సెల్‌ఫోన్‌లో ఎక్కువగా మాట్లాడదరాదని, అవసరమైతే తప్ప సెల్‌ఫోన్‌లను వాడరాదని నామ మాత్రపు విధులు నిర్వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్‌సి రోడ్, అవిలాల 150 బై పాస్, రామానుజ పల్లి చెక్ పోస్ట్, తనపల్లి క్రాస్ తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ నివారణకు అధిక ప్రాధాన్యత ఇచ్చి గట్టి చర్యలు ఇచ్చి అధికారులకు సూచించిన శ్రీనివాస సేతు ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై యువత ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తున్నారని అలాంటి చర్యలను కూడా పూర్తిగా నివారించాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని వాణిజ్య సముదాయాలు, షాపింగ్ మాల్స్ తదితర ప్రాంతాలలో పార్కింగ్‌ను క్రమబద్ధీకరించాలని యాజమాన్యంతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు ఎస్పిలు వెంకటరావు పరిపాలన, కులశేఖర్ శాంతి భద్రత, విమల కుమారి నేర విభాగం, మునిరామయ్య తిరుమల, డీఎస్పీలు, సిఐలు పాల్గొన్నారు.

## వెంకటరమణ సేవలో అపారం:అభివృద్ధికి చేయూత

సన్మానం

శ్రీకాళహస్తి, జూన్ 13 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిమున్సిపల్ డిఇఇగా వెంకటరమణ సేవలు అపారమని మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్ అన్నారు. మంగళవారం ఇక్కడ డిఇఇగా పనిచేసి హిందూపురానికి బదిలి అయిన వెంకటరమణను ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన సభకు కమిషనర్ బాలాజి నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనతో కలసి రెండేళ్ళ పాటు వెంకటరమణ పని చేసారన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో అయ్యలనాడు చెరువు నీటితో ఎస్‌డికె నగర్ అతాల కుతలమయ్యేదని ఈ సమస్యను పలు మార్లు ఆ కానీ వాసులు శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి దృష్టికి తెచ్చినపుడు ఆయన సూచనల మేరకు నీటిని మళ్ళింపు స ంబంధించిన కాలువల నిర్మాణంలో డిఇఇగా వెంకటరమణ ప్రణాళికలు అద్భుతమన్నారు. వెంకటరమణ శ్రీకాళహస్తి మున్సిపల్ డిఇఇగా 2019లో బాధ్యతలు చేపట్టారన్నారు. ఆయన హయాంలో పైప్‌లైన్లు, వీధిలైట్లు, సిసి రోడ్లు, కాలువల నిర్మాణాలు చురుగ్గా సాగాయన్నారు. పనుల నిర్వహణతో పాటు నాణ్యతా ప్రమాణాలను పాటించటంలో తమదైన శైలిలో నిర్వహించారన్నారు. శ్రీకాళహస్తి చరిత్రలో నిలిచిపోయే విధంగా 'కైలాసముక్తి ధామం' పనులను నిర్వహించారన్నారు. బదిలీలు సర్వసాధారణమని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. మున్సిపల్ మేనేజర్ బి.ఉమామహేశ్వరరావు, టి.పి.ఓమధుసూధన, రెవెన్యూ అధికారి పిఎంవి నారాయణ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ లలిత, రెవెన్యూ ఇన్సెపెక్టర్లు పి.రవికాంత్, బాలచంద్ర, విద్యుత్ శాఖకు చెందిన రవరికుమార్, సుధాకరయ్య ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాడవాడల్లో విద్యాదీవెన కిట్లు పంపిణి

శ్రీకాళహస్తి, శ్రీకాళహస్తిరూరల్, జూన్ 13 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహ న్‌రెడ్డి విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరం మంజూరు చేసిన విద్యాదీవెనలో విద్యాకిట్ లను మంగళ వారం వాడ వాడల్లో పంపిణి చేసారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సన్నిధివీధి ప్రాథమిక పాఠశాలలో జగనన్న విద్యాదీవెన కిట్లను శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అందించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పేద ,మధ్యతరగతి విద్యార్థుల కోసం విద్యాదీవెన కానుక కిట్లను పంపిణికి ఆదేశించారని అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. ఈ కిట్‌లో యూనిఫారం, ఒక జత షూస్, పుస్తకాలు, పెన్, పెన్సిల్, స్కూల్ బ్యాగులను అందజేసారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు ప్రసన్న ఉపాధ్యాయురాలు అరుణ పాఠశాల విద్యాకమిటి సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి మండలంలోని పాఠశాలలో విద్యాదీవెన

శ్రీకాళహస్తి రూరల్, జూన్ 13 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ప్రభుత్వం ప్రకటించిన విద్యా దీవెన కిట్‌లను పాఠశాలల్లో పంపిణి కార్యక్ర మాలు నిర్వహించారు. శ్రీకాళహస్తి విద్యా శాఖాది .కారి భువనేశ్వరి చొరవతో పాఠశాలల్లో పంపిణి చేసారు. ఈ కార్యక్రమాల్లో మండలా నికి చెందిన బ్రరెహేమభూషణరెడ్డి హాజరై సందేశం ఇచ్చారు. ముందుగానే విద్యాశాఖ విద్యార్థుల యూనిఫారాలకు కొలతలు తీసుకొని తయారు చేయించటంలో విద్యాశాఖాధికారి చొరవ అభినందనీయం అని హేమభూషణరెడ్డి అభినందించారు. శ్రీకాళహస్తి మండలంలోని తొండమనాడు, ఎగువవీధి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో హేమభూషణరెడ్డి పాల్గొన్నారు. అలాగే ఊరందూరు, అక్కుర్తి, బివిపురం, వాంపల్లి, రాచగున్నేరి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, వెంకటరమణ, రాజకుమారి, రమేష్‌బాబు, లక్ష్మయ్య, అంబటి బాలయ్య, జయకుమారి క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ప్రసాద్, హేమలత, దేవి ప్రియ, స్వప్న, సునీత, ప్రదీప్‌కుమార్, ధనశేఖర్ ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధులు సామాజిక వేత్తలు తరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో ప్రముఖులు

తిరుచానూరు, జూన్ 13, ప్రభాతవార్త



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని మంగళవారం కేంద్ర వాణిజ్య పరిశ్రమల వినియోగదారుల వ్యవహారాలు, ఆహార ప్రజా పంపిణీ శాఖ మంత్రి పీయూష్ గోయల్ దర్శించుకున్నారు. వీరితో పాటు బిజేపి నాయకులు భాను ప్రకాష్ రెడ్డి కూడా దర్శించుకున్నారు. అంతకు ముందు పంచాయితీ రాజ్‌కమిషనర్ సూర్యకుమారి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయం వద్ద ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. దర్శనానంతరం వేద ఆశీర్వాదంతో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మధు, విఐ రామ్మోహన్, అర్చకులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## అలిపిరి మెట్లపై నడిచే భక్తులకు సౌకర్యం కల్పించాలి

రాయలసీయ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి

తిరుపతి కలెక్టరేట్, జూన్ 13, ప్రభాతవార్త

అలిపిరి మెట్ల పై నడిచి వెళ్లే భక్తులకు సౌకర్యం కల్పించాలని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరిపిరి మెట్ల మార్గం వద్దకు వెళ్లే ఫుట్ పాత్ పై రుయా ఆసుపత్రి ప్రధాన గేటు సమీపం నుంచి తోపుడు ఒడ్లు, పూజా సామాగ్రి తట్టల కారణంగా నడిచి వెళ్తే యాత్రికులు రోడ్లపైకి వచ్చి నడిచి వెళ్తున్నారు. కొంత మంది రోడ్‌పై నిలబడి పిల్లాపాపలతో లగేజీతో టిఫిన్లు తింటున్నారు. ప్రమాదవశాత్తు తిరుమలకు వెళ్లే వాహనాలు ఢీ కొడితే ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని అన్నారు. అలిపిరి సమీపంలో అనేక సంవత్సరాలుగా ఫుట్ పాత్‌పై జీవనం సాగిస్తున్న పేద వారందరికీ ప్రత్యామ్నాయంగా ఫుట్ పాత్ వెనకాల రుయా ఆసుపత్రి కాంపౌండ్ వాల్ ప్రాంతంలో శాశ్వత షాప్ గదులు నిర్మించి ఇచ్చి ఫుట్ పాత్ పై భక్తులు అలిపిరి మెట్ల మార్గంకు సులువుగా వెళ్లే విధంగా సత్వర చర్యలు చేపట్టాలన్నారు. అధికార బలంతో కొంత మంది పేద ప్రజల వద్ద డబ్బులు తీసుకుని ఎక్కడ పడితే అక్కడ పుట్టగొడుగుల్లా తోపుడు బంబ్లు పెట్టిస్తున్నారన్న చర్చ విస్తృతంగా జరుగుతుందని అలాంటి మాఫియా పై టిటిడి విజిలెన్స్, నగర పాలక సంస్థ, పోలీస్ అధికారులు నిఘా పెట్టి పేద ప్రజలు మోసపోకుండా చూడాలన్నారు.

## తిమ్మినాయుడు పాలెంలో స్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్‌కు తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ వినతి



తిరుపతి కలెక్టరేట్, జూన్ 13, ప్రభాతవార్త

తిమ్మినాయుడు పాలెం స్మశాన వాటిక సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిమ్మినాయుడుపాలెం నందు ఎస్సీ కాలనీలో 2500 జనాభా ఉన్న దాదాపు 350 కుటుంబాలు ఉన్నాయని కాలనీ 1984 సంవత్సరంలో ఏర్పడిందన్నారు. ఎస్సీ కుటుంబాలతో పాటు, వేగవంతమైన పట్టణీకరణ కారణంగా ఎస్సి కాలనీ చుట్టూ అనేక అపార్ట్‌మెంట్లు వచ్చాయని అన్ని సంఘాల మొత్తం జనాభా దాదాపు 5000కి చేరుకుందన్నారు. కాలనీ, చుట్టు పక్కల ప్రాంతాలు పెరుగుతున్నప్పటికీ, హిందువులు, ఎస్సిలకు, టిఎన్ పాల్యెం ఎస్సి నివాసితులకు స్మశాన వాటికను కేటాయించారు. ఈ ప్రాంతంలో ఎవరైనా మరణించినప్పడల్లా నివాసితులు స్థానిక టిఎన్ పాలెం గ్రామస్థులకు తమ అనుమతిని వేడుకున్నారన్నారు. సమస్యకు దారితీసిన పార్టీల మధ్య ఎల్లప్పుడూ తీవ్రమైన విబేదాలు ఉంటాయి. శ్మశాన వాటిక లేపోవడంతో మరణించిన ప్రజలకు సక్రమంగా అంత్యక్రియలు నిర్వహించలేకపోతున్నామన్నారు. ఈ విషయమై రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పరిష్కారం కాలేదని సమర్పిస్తున్నామన్నారు. కాలనీకి ఉత్తరాన అందుబాటులో ఉన్న కరకంబాడి ఆర్‌ఎఫ్ కంపార్ట్‌మెంట్ నెం. 119లో రిజర్వ్ ఫారెస్టు ల్యాండ్ రెండు ఎకరాలు ఉంది. ఈ భూమిని మూడు వైపులా ప్రైవేట్ పట్టా భూములు వేరు చేసి చుట్టుముట్టాయి. ప్లాట్‌లో అడవి గడ్డలు లేవు, మా గ్రామం నుండి దేవుడి ప్రవేశం లభించిందన్నారు. భూమి శ్మశాన వాటికగా ఉపయోగించడానికి చాలా అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, రాష్ట్ర నాయకులు సూరా సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్ ఆర్.సి. మునికృష్ణ, రజని కాంత్ నాయుడు, కరాటే చంద్ర, షేక్, దినేష్ , తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే నే లక్ష్యాలు సాధ్యం

పుత్తూరురూరల్, జూన్ 13 ప్రభాతవార్త:



క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తేనే లక్ష్యాలు సాధ్యమవుతాయని విద్యార్థులు బాల్యం నుంచే లక్ష్యం దిశగా అడుగులు వేయాలని ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యాభ్యాసం చేయాలని గొల్లపల్లి సర్పంచ్ విరిత దేవేంద్రరెడ్డి అన్నారు. పుత్తూరు మండలంలోని జడ్పీ హైస్కూలులో జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యా కానుక కిట్లను పాఠశాల ప్రారంభంలోనే పంపిణీచేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మునస్వామిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు భారతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుత్తూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి రఘురామయ్య, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ రఘుపతి, పాఠశాల ప్రధానపాధ్యాయులు భువనేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పొట్టి శ్రీరాములునగర్ విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను వైస్ చైర్మన్ పంపిణీ చేశారు. వేపగుంట జడ్పీ హైస్కూలులో, బాలికల హైస్కూలులో డీవైఈవో జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు.

## వైభవంగా గ్రామదేవత ఆరేటమ్మ జాతర

పుత్తూరురూరల్, జూన్ 13 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణంలో వెలసిన గ్రామదేవత ఆరేటమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఈ జాతర కార్యక్రమాన్ని ఆలయ సమీపంలో ఉన్న ఆరేటమ్మ కాలనీ వాసులు ఈ జాతర నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. అలాగే ఆరేటమ్మ కాలనీ వాసులు అమ్మవారికి అంబళ్లు, అదే విధంగా సమర్పించడానికి ఊరేగింపుగా డప్పు వాయిద్యాలు నడుమ ఆలయానికి చేరుకున్నారు. రాత్రి అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో విద్యుత్ దీపాలంకరణతో మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. కాలనీలో అమ్మవారి ఫ్లెక్సీ బోర్డులు వేపాకు తోరణాలు సుందరంగా అలంకరించారు. భక్తులు అమ్మవారికి కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఏటా ఆనవాయితీగా ఈ జాతరను నిర్వహిస్తున్నట్లు కాలనీ వాసులు తెలిపారు.

## ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా గెలిచేది వైసీపీ

- పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్

రేణిగుంట, జూన్ 13 ప్రభాతవార్త:



ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ఎన్ని రకాలుగా విమర్శించినా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ విజయకేతనం ఎగురవేస్తుం దని, ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి విజయ దుందుభి మోగిస్తారని రేణిగుంటపట్టణ వైసీపీ అధ్యక్షుడు ప్రభాకర్ నొక్కి వక్కాణించారు. ప్రభాకర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మంగళవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ ఎవరిని గెలిపించాలో ప్రజలకు తెలుసన్నారు. గత ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి జగన్ ప్రజల్లో ప్రజా నేతగా ముద్రపడ్డారన్నారు. అనంతరం పార్టీలకతీతంగా పలువురు నేతలు, పుర ప్రముఖులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, విలేకరులు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, మాజీ ఎంపిటీసీలు, వార్డు మెంబర్లు, ప్రభుత్వ అధికారులు, ప్రభాకర్‌ను ఘనంగా సత్కరించారు.

## జూడో రాష్ట్ర ఛాంపియన్ షిప్ ట్రోఫీలు ఆవిష్కరించిన డాలర్స్ గ్రూప్

తిరుపతి (క్రీడా), జూన్ 13, ప్రభాతవార్త



జూడో రాష్ట్ర చాంపియన్ షిప్ ట్రోపీలను డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డి, జిల్లా జూడో అధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి, కార్యదర్శి చీనేపల్లి కిరణ్‌కుమార్‌లు డాలర్స్ గ్రూప్ కార్యాలయం నందు ఈ నెల 17వ తేది నుంచి 19వ తేది వరకు శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఓపెన్ క్యాడెట్ జూడో ఛాంపియన్ షిప్ 2023 ట్రోఫీలను మంగళవారం ఆవిష్కరించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ట్రోపిలను, మెడల్స్, మెమెంటోస్ అందించిన డాలర్స్ గ్రూప్ దివాకర్ రెడ్డికి, పిల్లలకు భోజనాలు అందిస్తున్న ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డికి రాజేష్ అభినందనలు తెలిపారు. రాష్ట్ర పోటీల్లో పాల్గొంటున్న జిల్లా జట్టు ఛాంపియన్‌గా నిలవాలని తిరుపతిలో ఎంపిక చేసే జాతీయ రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షులు ఆనం రామకిశోర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బద్దుల శ్రీధర్, సీయివో కెవిన్ బాబు, గౌరవాధ్యక్షులు రాంబాబు, టెక్నికల్ చైర్మన్ జయసింహ సమక్షంలో రాష్ట్ర ఓపెన్ క్యాడెట్ జూడో ఛాంపియన్ షిప్ జరుగునని రాష్ట్ర జూడో సంఘం కోశాధికారి చీనేపల్లి కిరణ్ కూమార్ అన్నారు.

